క్లుప్తంగా

బీసీబంధు ఇవ్వాలి



మాట్లాడుతున్న రమేశ్ పటేల్

మానకొండూర్: బీసీలకు బంధు, ఓబీసీలకు బీసీ కార్పొరేషన్ నిధులు ఇవ్వాలని ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఓబీసీ మోర్చా మండల కార్యవర్గ సమావేశం నిర్వహించగా కార్యక్రమానికి బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు, రమేశ్ పటేల్ హాజరై మాట్లాడారు. ఈనెల 9న ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా ఉంటుందని నాయకులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాపాకప్రవీణ్, రావులశంకరాచారి,అశ్వంత్ తేజ, సాయికుమార్,పోచంపల్లి శ్రీనివాస్, ఊషకోయిల శ్రీనివాస్, సోన్నాకుల శ్రీనివాస్, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, అడప రవి, రావుల తిరుపతి, పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న చైర్మన్ మురళీకృష్ణారెడ్డి

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట సింగిల్‌విండో కార్యాలయంలో బుధవారం రూ.2లక్షల ప్రమాదబీమా చెక్కును సింగిల్‌విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి పబ్బతి లతకు అందించారు. పబ్బతి లత భర్త పబ్బతి చెంద్రారెడ్డి సహకార సంఘంలో ఖాతా కలిగి ప్రధాన మంత్రి బీమాయోజన పథకం తీసుకున్నారు. చెంద్రారెడ్డి మృతిచెందడంతో రూ.2లక్షల బీమా మంజూరైందని చైర్మన్ తెలిపారు. మంకమ్మతోట సహకార బ్యాంకు మేనేజర్ సంగీత, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, సర్పంచ్ అభిషేక్‌రెడ్డి, ఎంపీటీసీ హరీశ్, సీఈవో రాములు, వైస్‌చైర్మన్ రాజు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎంఎస్పీ ఆవిర్భావ దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

గంగాధర: మండలంలోని మధురానగర్‌లో బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తడగొండ శంకర్, చిలుముల రాజయ్య, గంగాధర కొమురయ్య, లింగయ్య, బొడ్డు రాజేందర్, సుంకె లచ్చయ్య, పర్లపల్లి లచ్చయ్య, లంక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాలునికి ఆర్థికసాయం



వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

తిమ్మాపూర్: కరీంనగర్ కోతిరాంపూర్‌కు చెందిన ఆటోడ్రైవర్ సుబేదారి రమేశ్, సరిత దంపతుల కుమారుడు అజయ్(12) వింతవ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న రవాణాశాఖ అధికారులు స్పందించి రూ.20వేలు ఆర్థికసాయం అందించారు. ఈ మొత్తాన్ని డీటీసీ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ అందించారు. కార్యక్రమంలో రంగారావు, రంజిత్, కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి తనిఖీ



హుజూరాబాద్: పట్టణంలోని ప్రాంతీయ ఏరియా ఆసుపత్రిని బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ సాజిదా తనిఖీచేశారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల తల్లుతో మాట్లాడి టీకాల వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో అమలయ్యే పోలియో ఇంజక్షన్ ఐపీని, బూస్టర్ డోస్ అమలయ్యే విధానం పరిశీలించారు. అనంతరం రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు, కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ సాజిద్ హుస్సేన్, జిల్లా హెల్త్ ఎడ్యూకేటర్ ప్రతాప్‌రవీందర్, ఏసుమని శోభ, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలు

హుజూరాబాద్‌రూరల్: మహాజన సోషలిస్టు పార్టీ 10వ ఆవిర్భావ వేడుకలు బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ మండల కన్వీనర్ పోచంపల్లి సహదేవ్ మాదిగ, కో కన్వీనర్ దేవునూరి రవీందర్ మాదిగ జెండా ఆవిష్కరించారు.

విద్యార్థులకు ఉపయుక్తం 'తొలిమెట్టు'

- ముగిసిన టీఎల్ఎం మేళా
- ఉపాధ్యాయులకు సర్టిఫికెట్ల ప్రదానం
- ఎగ్జిబిట్లను పరిశీలించిన అధికారులు



టీఎల్ఎం మేళాలో ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ చిలుక రవీందర్

చొప్పదండి: పాఠశాల స్థాయిలో చేపట్టే కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండాలని ఎంపీపీ చిలుక రవీందర్ కోరారు. పట్టణంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో టీఎల్ఎం మేళాను బుధవారం సందర్శించారు. ఒకేచోట ప్రదర్శనలతో వివిధరకాల సూత్రాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు అర్థం చేసుకునేందుకు మేళా ఉపయోగపడుతుందన్నారు. హెచ్ఎంలు కరుణ, సావిత్రి, పాల్గొన్నారు.

టీఎల్ఎం మేళాను సందర్శించిన డీఈవో

వీణవంక: మండలకేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో నిర్వహిస్తున్న టీఎల్ఎం మేళా బుధవారంతో ముగిసింది. డీఈవో జనార్దన్‌రావు మేళాను సందర్శించి ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను పరిశీలించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన కనబర్చిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందించి అభినందించారు. ఎంఈవో విడపు శ్రీనివాస్, మండల నోడల్ ఆఫీసర్ శోభారాణి, చంద్రకళ, వేణుగోపాలస్వామి, డీఆర్పీలు బాలాజీ, శ్రీనివాస్, ఆర్పీలు తిరుపతి రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సునీత, అజయ్ ఉన్నారు.

రెండోరోజు టీఎల్ఎం మేళా

రామడుగు: మండలకేంద్రం రామడుగు జెడ్పీ పాఠశాలలో టీఎల్ఎం మేళా రెండోరోజు కొనసాగింది. ఈమేళాను జిల్లా సెక్టోరియల్ అధికారి కె.అశోక్‌రెడ్డి పరిశీలించారు. మేళాలో 25 పాఠశాలల నుంచి 35 మంది ఉపాధ్యాయులు వివిధ ప్రదర్శనలు నిర్వహించారని ఎంఈవో అంబటి వేణుకుమార్ తెలిపారు. కార్య క్రమంలో ఎంఎస్‌వో మోహన్, ఎఎస్‌వోలు భారతి, కమల, సూర్యనారాయణ, ఎంఆర్‌పీలు ప్రేమ్‌చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: ఉచితంగా దొరికే వస్తువులతో బోధనోపకరణాలను తయారుచేయాలని నోడల్ అధికారి రాజిరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. కేశవపట్నం జెడ్పీ పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న టీఎల్ఎం మేళా బుధవారం ముగిసింది. ఈ వేళకు మండలంలోని 32 పాఠశాలల ఉపాధ్యాయులు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం పాఠ్యాంశాలకు సంబంధించిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు రోజారమణి మమతాగౌతమి, ఆనందం, రిసోర్స్‌పర్సన్లు శ్రీలత, కొండాల్‌రెడ్డి, భూపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిమ్మాపూర్: ఎల్ఎండీ జెడ్పీపాఠశాలలో తిమ్మాపూర్ మండలస్థాయిలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న టీఎల్ఎం మేళా బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి జిల్లా కో- ఆర్డినేటర్ అశోక్‌రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు సాంస్కృతిక



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న డీఈవో

కార్యక్రమాలతో అలరించారు. మండలస్థాయిలో తెలుగు, ఆంగ్లం, గణితము పరిసరాల విజ్ఞానం నుంచి 20 ఎగ్జిబిట్లను జిల్లాస్థాయికి పంపించారు.. జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీరాం మొండయ్య, ఎంఈవో దేవశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్కూల్‌కాంప్లెక్స్ నోడల్ అధికారి జయపాల్‌రెడ్డి ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, నుస్తులాపూర్ హెచ్ఎం లక్ష్మణ్‌రావు, మండల రిసోర్స్‌పర్సన్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళితులను విస్మరిస్తున్న ప్రభుత్వం



పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

హుజూరాబాద్: దళితులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను విస్మరించడాన్ని నిరసిస్తూ ఈనెల 9న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి తూర్పాటి రాజు కోరారు. బుధవారం పట్టణంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని, మూడెకరాల భూమిని కేటాయించాలని, ఎస్సీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలని కోరారు. నాయకులు గడ్డం సమ్మయ్య, కొయ్యడ రాజేశ్, సిరిపాటి వేణు, ఆకినపల్లి ఎల్లయ్య, విజయ్, పిట్టల విజయ్, బొరగాల మణికంఠ, సారంగపాణి తదితరులు ఉన్నారు.

గన్నేరువరం: దళితులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రం గన్నేరువరంలో పార్టీ ఎస్సీమోర్చా మండల అధ్యక్షుడు బామండ్ల రాజు ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇళ్ల హామీలను అమలుచేయడం లేదన్నారు. అర్హులైన వారిని దళితబంధు, ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకాల అమలుకు ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 9న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని కోరారు. మండల ఉపాధ్యక్షుడు వీరగోని వెంకటేశ్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు పెంట శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కొంకటి గణేశ్, అమ్మిగల్ల మహేందర్, జుట్టు సాయి,పారునంది తిరుపతి, బట్టుఅరవింద్, బామండ్ల వంశీ, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ అనుబంధ సంఘాలతో సమావేశం

శంకరపట్నం: బీజేపీ అనుబంధ సంఘాల సన్నాహక సమావేశం బుధవారం మండలంలోని కేశవపట్నంలో నిర్వహించారు. బీజేవైఎం కిసాన్‌మోర్చా, ఎస్సీమోర్చా మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం సంస్థాగత నిర్మాణంపైచర్చించారు. ఈ నెల 7న జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశం నిర్వహిస్తున్నందున పార్టీ అనుబంద సంఘాల సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపత్, మానకొండూర్ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చల్ల ఐలయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు నరేశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాగర్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గద్దె దించాలి

జమ్మికుంట: దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం హామీలు నేరవేర్చని సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఎస్సీమోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి తూర్పాటి రాజు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో బీజేపీ ఎస్సీ మోర్చా మండల కార్యవర్గం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న జిల్లాకలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమానికి దళితులు అధికసంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మోర్చా నాయకులు శనిగరపు రవి, ఠాకూర్ రాజేశ్, ఇల్లందుల శ్రీనివాస్, రాకేశ్, చిలువేరు శ్యామ్, మైస ప్రభుదాస్, విజయ్, మైస మణికంఠ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

వీణవంక: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ సమన్వయకర్తలు వన్నె రాజమల్లయ్య, కల్వల రాంచందర్ పిలుపునిచ్చారు. మండలంలోని కిష్టంపేట, మల్లన్నపల్లి, హిమ్మత్‌నగర్, కొండపాక, నర్సింహులపల్లి, రామకృష్ణాపూర్ గ్రామాల్లో ముఖ్యకార్యకర్తల సమావేశం కార్య నిర్వాహక అధ్యక్షుడు సాహెబ్‌హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు హాజరై కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 5లోపు గ్రామకమిటీలు పూర్తిచేయాలని కోరారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. సీనియర్ నాయకులు చదువు జయపాల్‌రెడ్డి, జున్నూతుల మధుకర్‌రెడ్డి, నల్లగోని వీరయ్య, సంపత్‌రెడ్డి, సతీశ్, తిరుపతిరెడ్డి, గుంపుల గట్టయ్య, కొండాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పార్టీ గెలుపుకోసం పనిచేయాలి

గంగాధర: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని గంగాధర మండల కాంగ్రెస్ సమన్వయకర్త ఎండీ. తాజోద్దీన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు సమావేశంను మధురానగర్ లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, నూతన కమిటీల నియామకంపై చర్చించారు. సమావేశంలో నాయకులు రామిడి రాజిరెడ్డి, పురమల్ల మనోహర్, చక్రపాణి, దుబ్బాసి శ్రీనివాస్‌రెడ్డి, చిందం శ్రీధర్,బట్టు లక్ష్మి నారాయణ,బాలయ్య,శ్రీనివాస్ పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని ఏరియా ఆసుపత్రి సమీపంలో యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి విధులకు హాజరు కాకుండా సెలవుపత్రం ఇవ్వకుండా విధులకు హాజరవుతున్నట్లు హాజరు పట్టికలో హాజరువేస్తూ ప్రభుత్వ వేతనం తీసుకుంటున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషంపై కలెక్టర్,సంబంధిత వైద్యాశాఖాధికారులకు ఫిర్యాదుచేసిన స్పందించడం లేదన్నారు. సంబంధిత అధికారులు సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోకపోతే నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సజ్జాద్ మహమ్మద్, నాయకులు సొల్లుబాబు, కొల్లూరు కిరణ్, అఫ్సర్ మహమ్మద్, కొలిపాక శంకర్, నేహాల్, మునిగంటి రాకేశ్‌రెడ్డి, సాయికుమార్, సంపత్, నరేశ్, సాంబయ్య ఉన్నారు.

సైదాపూర్: మండల కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం మండలకేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. జిల్లా, మండల, గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించి, కమిటీలు, అనుబంధ కమిటీలకు ఎన్నికలు నిర్వహించి, కాంగ్రెస్ గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయనున్నట్లు పీసీసీ సభ్యుడు రెహమాన్ తెలిపారు. సమావేశంలో మండల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాదరకంగా గుంత



చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామశివారులో హుస్నాబాద్-మానకొండూర్ ప్రధాన రహదారిపై కల్వర్టు వద్ద పనులు చేపట్టిన కాంట్రాక్టర్ బీటి రోడ్డు వేయకపోవడంతో ఉదయం, రాత్రివేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి రాత్రి సమయంలో కంకరతేలి గుంతలమయంగా ఉండడంతో బైక్‌పై వెళ్తున్న వాహనదారులు అదుపుతప్పి గాయాల పాలైన సందర్భాలున్నాయి. ఈ విషయంపై సంబంధిత ఆర్అండ్‌బీశాఖ అధికారులకు పలుమార్లు మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని స్థానిక ప్రజాప్రతినిధులు వాపోతున్నారు.

మూతలేని గేట్‌వాల్



చిగురుమామిడి: మండలంలోని లంబాడిపల్లి గ్రామంలో బీటీ రోడ్ పక్కన మిషన్‌భగీరథ పథకం పైపులైన్ కోసం ఏర్పాటు చేసి గేట్‌వాల్ ప్రమాదకరంగా ఉంది. రాత్రి, ఉదయం వేళల్లోద్విచక్ర వాహనదారులు ప్రమాదవశాత్తు గుంతలో పడే ప్రమాదం ఉంది. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వాపోతున్నారు. గేట్‌వాల్‌పై కప్పు ఏర్పాటుచేయాలని లేకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అర్చకుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న అర్చకులు

హుజూరాబాద్: పట్టణంలోని శ్రీ పాటిమీది సరస్వతీ అమ్మవారి ఆలయం ఆవరణలో అర్చకులు బుధవారం నిరసన తెలిపారు. హిందూ దేవతలపై, అయ్యప్ప స్వామిపై బైరి నరేశ్ అసభ్య పదజాలంతో దూషించడం సరికాదని మండిపడ్డారు. దైవదూషణచేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసనలో ప్రధాన అర్చకులు కుర్జీప్రదీప్, తిరుణగిరి తిరుమలచార్యులు, జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సురేశ్, విష్ణుదాసు, గోపాల్‌రావు, సుజీత్ అర్చకులు, వానమమలై లలితా చార్యులు, చెన్నూరి రాజేశ్ శర్మ, చెరుకుపల్లి శ్రీధర్‌శర్మ, కొదుమగుల్ల నందకిశోరాచార్యులు, కాట్రపల్లి విశ్వనాథ్ శర్మ, చెరుకుపల్లి నిఖిల్ శర్మ, చెరుకుపల్లి రాహుల్ శర్మ, ఎలుబాక కృష్ణ శర్మ, కందిలై రామ్‌మోహన్ చార్యులు, సముద్రాల కిరణ్, భక్తులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి సాయం



ఆర్థికసాయం చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మల్లారెడ్డి

చొప్పదండి: మండలంలోని కొలిమికుంటకు చెందిన మల్యాల పోచమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా చొప్పదండి పీఏసీఎస్‌ఆధ్వర్యంలో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి బుధవారం రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. రైతులంతా సంఘంలో ఎరువులు కొనుగోలు చేయాలని, ప్రమాదబీమా వర్తిస్తుందన్నారు. సర్పంచ్ సుజాత, సత్తుతిరుపతి, సత్తు నర్సయ్య, సీఈవో కళ్లెం తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.

రాగిజావ పంపిణీ



రాగిజావ పంపిణీ చేస్తున్న ఎక్సైజ్ సీఐ

మానకొండూర్: మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు కానిస్టేబుల్ మోదుంపల్లి శేఖర్ సొంత ఖర్చులతో కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ ఎస్సై చిరంజీవీ ఆధ్వర్యంలో రాగిజావ పంపిణీ చేశారు. హెచ్ఎం అనసూయ, ఉపాధ్యాయులు, జయప్రద, గౌతమి, పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని జూపాక జెడ్పీపాఠశాల విద్యార్థులకు బుధవారం సర్పంచ్ గుగ్గిళ్ల అంకూస్ రాగిజావ పంపిణీచేశారు. హెచ్ఎం తక్కళ్లపల్లి మాధవరావు, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సమయ పాలనతోనే విజయం సాధ్యం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చొప్పదండి: విద్యార్థులు సమయ పాలన పాటించి విజయాలు సాధించాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌వీజేసీ యాజమాన్యం వూట్కూరి మహిపాల్‌రెడ్డి, వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోశ్‌రెడ్డి, పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో టీటీయూ క్యాలెండర్‌ను ఎంఈవో నరసింహరెడ్డి, ఎఫ్ఎల్ఎస్ నోడల్ అధికారి డి.సదానందం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆదర్శన్‌రెడ్డి హెచ్ఎం వి.సత్యప్రసాద్, ఆసియా, తెలంగాణ టీచర్స్ యూనియన్ మండలఅధ్యక్ష,ప్ర .దానకార్యదర్శులు పొద్దుటూరు కిషన్‌రెడ్డి, దానంపల్లి శ్రీనివాస్. జిల్లా ఉపాధ్యక్షుడు రావుల రమేశ్, మండల అసోసియేట్ అధ్యక్షుడు పత్తెం శ్రీనివాస్, పి.జయశ్రీ, మండల కార్యదర్శి సీహెచ్. వెంకటయ్య, రాజేందర్, భారతి, రమాదేవి, స్వర్ణలత, మధు, కిరణ్, మహేందర్, ఆంజనేయులు, బుచ్చిబాబు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

వీణవంక: మండలకేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో టీపీయూఎస్ క్యాలెండర్‌ను యూనియన్ జిల్లా కార్యదర్శి రవికిరణ్, మండల అధ్యక్షుడు సత్యనారాయణరావు, హెచ్ఎం పులి అశోక్‌రెడ్డి ఆవిష్కరించారు. రవికిరణ్, రాజశేఖర్, వేణు, లింగయ్య, జైపాల్ రెడ్డి, వీరాచారి, సంపత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బావినీటిని శుద్ధి చేయాలి



బావి వద్ద నిరసన తెలుపుతున్న మహిళలు

చొప్పదండి: పట్టణంలోని తొమ్మిదో వార్డులో గల మంచినీటి బావిని శద్ధిచేయించాలని స్థానిక మహిళలు కోరారు. కాంగ్రెస్ నాయకుడు సంబోజీ సునీల్ ఆధ్వర్యంలో బుధశారం మంచినీటి బావిని సందర్శించి అందులో చెత్తచెదారం శుద్ధిచేయక పోవడంపై నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మంచినీటి బావిని స్థానిక మహిళలు ఉపయోగిస్తున్నారని, కనీసం బ్లీచింగ్ వేయడం లేదని ఆరోపించారు. కుటుంబ అవసరాలకు ఈ నీటిని స్థానిక మహిళలు ఉపయోగిస్తున్నార అధికారులు స్పందించి బావినీటిని శుద్ధి చేయాలని కోరారు.

అభివృద్ధికి చిరునామా బీఆర్ఎస్ పార్టీ



సర్పంచ్‌కు పార్టీ కండువా కప్పతున్న ఎమ్మెల్యే

చిగురుమామిడి: అభివృద్ధికి చిరునామా బీఆర్ఎస్ పార్టీ అని సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని రామంచ గ్రామంలో సర్పంచ్ గుంటి మాధవి-తిరుపతి సీపీఐ నుంచి బీఆర్ఎస్‌లో వందమందితో చేరారు. ఆమెకు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇందుర్తిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత, జెడ్పీటీసీ గీకురు రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడి రైతువేదికలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 28 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.28.3 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక



నియామక పత్రం ఇస్తున్న ఐలయ్య

శంకరపట్నం: బీజేపీ శంకరపట్నం మండల కమిటీని నియమించినట్లు మండల అధ్యక్షుడు చల్ల ఐలయ్య తెలిపారు. శంకరపట్నంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ మండల ప్రధానకార్యదర్శిగా దాసారపు నరేందర్, మండల ఉపాధ్యక్షులుగా గొట్టె మధు, పిన్‌రెడ్డి సంపత్‌రెడ్డిని నియమించి నియామక పత్రాలు అందించారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందించి అభినందించారు.

పీహెచ్‌సీ వైద్యాధికారిగా కిరణ్‌కుమార్

మానకొండూరు: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా కిరణ్‌కుమార్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చి విధుల్లో చేరారు.